ఈ దెబ్బతో "ఏ" క్లాస్ పొలిటిషియన్స్‌లో చేరే యెచ్చు- కారు పిచ్చెక్కిన గుర్రంలా పరుగెత్తుతోంది.

* * *


మూడేళ్ళ తరువాత కొడుకు ఇవ్వాళ ఇంటికొస్తున్నాడన్న ఆమె ఆనందం ముక్కచెక్కలై పోయింది.

"ఇవ్వాళ బండి కరెక్ట్ టైంకే వెళ్ళిపోయింది-"

గేట్ మాన్ ఆశ్చర్యంగా, తీరిగ్గా సమాధానమిచ్చాడు. అందరి ఆశలూ దభేల్‌మని కూలిపోయాయి. కారు వెనక్కు మళ్ళింది. బద్దలై పోతున్న మెదళ్ళనూ, విసుగుతో నిండిన శరీరాల్నీ మోసుకొని—

అబద్ధం అంత బలంగా వ్యాపించదన్న

# ఛాన్స్



— అఫ్సర్

మూడేళ్ళక్రితం ఇల్లొదిలి వెళ్ళిపోయి, పట్నంలో ఉద్యోగం సంపాదించుకొని—"వస్తున్నా"నని వుత్తరం రాశాడు. తనను చూడడానికి వస్తున్న కొడుకు... లేదు.... లేదు.... అలా జరగడానికి వీల్లేదు....

ఆ ప్రమాదం జరిగిన వార్త అబద్ధం కావాలని కోరుకుంటోందామె.

* * *

ఎలాగైతేనేం కారు ప్రమాద స్థలానికి చేరుకుంది.

ఏమిటీ, ఇక్కడ గుంపులాంటి దేమీ లేదు. పోలీసులూలేరు.

అంతా ఆశ్చర్యంగా వుందే!

గేటు దగ్గరికెళ్ళి గేటు మాన్‌ని అడిగాడో విలేకరి-

తమ థియరీ తప్పయిన బాధ కంటే ఛాన్సు మిస్సయిన బాధ—

ఇంతలో—

కారాగిపోయింది—

"ఏం జరిగింది?" కలెక్టర్ నిసుగ్గా, కోపంతో మండిపడ్డాడు.

"గాలి.... పోయింది...." డ్రైవర్ నసిగాడు.

* * *

తలుపులు నెట్టుకొని లోపలికి వస్తున్న కొడుకునుచూసి, ఆశ్చర్యంతో, సంతోషంతో వుక్కిరి బిక్కిరవుతోంది ముసలావిడ.

# అప్పారావుకి జై

అనుకోకుండా వచ్చిన ఈ ట్రాన్స్‌ఫర్ నాకు చాలా చికాకునే కలిగించింది.

ఎందుకంటే దానివల్ల నేను ఎదుర్కోబోయే యిబ్బందులు చాలా వున్నాయి. హాయిగా స్వంత ఇంట్లో వున్న నాకు ఎక్కడో మరోవూళ్ళో అద్దెకొంపలో వుండడం అన్న విషయం చాలా బాధగానే వుంది. ఊరు మార్పువల్ల పిల్లల చదువులకి యిబ్బంది. కావలసిన వాళ్ళంతా దగ్గరలోనే వుండడంవల్ల అడపాతడపా వాళ్ళను చూడ్డానికి వీలుగా వుండేది. చిన్నచిన్న ఇబ్బందులున్నా ఈ వూళ్ళోనే వుండడం నా కెంతో సదుపాయమైన విషయం.

అందుచేత ఈ వూరినుంచి కదలడం అన్నది నాకుగాని, మా ఆవిడకుగాని ఎంత మాత్రం ఇష్టంలేదు. ఇవన్నీ కావాలంటే బదిలీ కాన్సిల్ కావాలి. దానికి ప్రయత్నాలు మొదలుపెట్టాను. ప్రథమ సోపానంగా సెలవు పెట్టాను.

రాజారావు నాకున్న మంచి స్నేహితుడు. వాడికి ఈ విషయం తెలియడంతో చాలా బాధపడ్డాడు. తప్పకుండా ప్రయత్నం చేద్దాం. హైదరాబాద్ వెళదాం అన్నాడు. నాకు చాలా సంతోషమయింది. ఎందుకంటే ఆ మహానగరం వెళ్ళి ఎవరెవరిని పట్టుకోవాలో అర్థంగాక కొట్టుమిట్టాడుతుంటే రాజారావు తనే ఆ ప్రయత్నం చేస్తానన్నడం నిజంగా అదృష్టమే. రాజారావు పలుకుబడిగల మనిషి. పని చేయించగలడు. అనుకోవడంతో నాకు పని జరిగిపోయినంత సంతోషం కలిగింది.

ఆ మర్నాడే హైదరాబాద్ ప్రయాణం పెట్టుకున్నాం. అక్కడ సమర్పయామి నిమిత్తమై బ్యాంకు నుంచి డబ్బు డ్రా చేశాను. కాని వెళ్ళవలసిన ప్రయాణం ఆ రోజు విచిత్రంగా ఆగిపోయింది.

అదెలా జరిగిందంటే....

ఆ రోజు బాంకు నుంచి నేను, రాజారావు వచ్చేస్తుండగా అప్పారావుగారు కలిశారు. వారేం చేస్తుంటారో నాకు తెలీదుగాని-ఆయన మాత్రం చాలా హంగు, ఆర్భాటంగా వుంటారు.

నాకు ఆయనతో పరిచయం లేదు. రాజారావుకి మంచి పరిచయమే ఉన్నట్టుంది—చనువుగానే మాట్లాడాడు. మాట్లాడుతూ అకస్మాత్తుగా చిన్న కేకలాంటిది పెట్టాడు.

"ఒరేయ్" అంటూ. నేను కంగారుపడి "ఏరా" అన్నాను.

"చంకలో పిల్లాడ్ని పెట్టుకుని ఊరంతా వెదికినట్టుంది మన పని. గురువుగారి సంగతి మరచిపోయి మనం నానా తిప్పలు పడుతున్నాం" అన్నాడు.

నేను అర్థంకానట్టు వాడి మొహంవంక చూశాను.

"ఈయన తలుచుకుం , మన పని చేయించేస్తారు."

ఇంతలో అప్పారావుగారు "ఏమిటి విషయం" అని అడిగారు.

వాడు నా విషయం అంతా చెప్పి ఈ బదిలీవల్ల నాకొచ్చే కష్టాలన్నీ చెప్పి ఎలాగయినా ఇది ఆగే ప్రయత్నం మీరే చేయాలని కోరాడు. మా హైదరాబాదు ప్రయాణం విషయం కూడా చెప్పాడు.

అంతా విని అప్పారావుగారు గంభీరంగా తలూపారు.

## కస్తూరి సాయిప్రసాద్

"సరే! తప్పకుండా చేద్దాం. ఈ రోజు నాకు వీలవదు. మీరు యివ్వాళ ప్రయాణం కాన్సిల్ చేసుకుని రేపు మా యింటికి రండి. రేపు హైదరాబాద్ ఫోన్‌చేసి అవసరమయితే వెళదాం."

ఇద్దరం తల లూపాం. ఆయన "ఏం ఫర్వాలేదు" అని భరోసా యిచ్చాక ఇళ్ళ మొహం పట్టాం.

దారిలో రాజారావు అప్పారావుగారి రాజకీయ పలుకుబడి గురించి ఏదేదో చెప్పాడు. నాకు యించుమించు పనయిపోయినంత ధైర్యం కలిగి మనసు తేలికపడింది.

మర్నాడు ప్రొద్దున్న మేం వెళ్ళేసరికి అప్పారావుగారు పూజలో వున్నారు. కాస్సేపు కూర్చున్నంతలో వారు వచ్చారు. లోపలినుంచి కాఫీలు వచ్చాయి. కాఫీలు త్రాగి మా గోడు వారికి విన్నవించాము. వారంతా సావధానంగా విని "ఏం ఫర్వాలేదు: ఇప్పుడే చీఫ్ మినిష్టర్‌గారికి ఫోన్ చేసి మీ పని అయ్యేటట్లు చూస్తాను" అన్నాడు.

నా గుండె ఒక్కసారి ఝల్లుమంది. తిన్నగా ముఖ్యమంత్రిగారితో మాట్లాడి నా పని చేయిస్తున్న అప్పారావుగారు నాకు అపర పరమేశ్వరుడిలా కనిపించారు.



ఆయన ఫోను తీసి ఏవో నెంబర్లు తిప్పారు. ఒక్కక్షణం ఆగి "హల్లో" అన్నారు. అవతలనుంచి ఏదో అన్నారు.

"నేనండి అప్పారావుని కాకినాడ నుంచి మాట్లాడుతున్నాను. ముఖ్యమంత్రిగారికి కనెక్షన్ ఇవ్వండి."

ఒకసారి మావైపు చూసి చిద్విలాసంగా నవ్వి "ముఖ్యమంత్రిగారు" అన్నారు కళ్ళెగరేసి.

నాకు చాలా ఆనందంగా వుంది. రాజారావు నావైపు గర్వంగా చూశాడు. ఇంతలో అప్పారావుగారు కంగారుగా "హల్లో! నమస్కారం సార్! నేనండి అప్పారావుని" "కాకినాడ అప్పారావుని" అన్నారు.

"........!"

"కులాసే సార్! తమ దయ."

........!

"అబ్బే అలా అనకండి సార్!"

........!

"ప్రత్యేకించి విశేషాలు ఏమీలేవు సార్! చిన్న విషయం మీద మీకు ఫోన్ చేసాను. నాకు ముఖ్యమైన స్నేహితుడొకాయనకు ట్రాన్స్‌ఫర్ అయింది. అది కాన్సిల్ కావాలి సార్!"

".... .... ....!"

"అవునండి. హైదరాబాద్‌కే. వివరాలు చెప్పమంటారా!

".... .... ....!"

"నన్నే రమ్మంటారా! సరే సార్. రేపే బయలుదేరి వస్తున్నాను. ఉంటాను సార్! సెలవు మరి."

.... .... ....!

అప్పారావుగారు ఫోన్ పెట్టేసి మావైపు చూసి అన్నారు "మీపని అయిపోయినట్టే నండి. మీరు నిశ్చింతగా వుండండి. నేను రేపే హైదరాబాద్ వెళతాను."

మేము ఆయనవైపు కృతజ్ఞతతో చూశాము. రాజారావు నాకేదో సౌంజ్ఞచేశాడు. నేను డబ్బుతీసి వాడికిచ్చాను.

"హైదరాబాద్ వెళ్ళి, రావడానికి తమ ఖర్చులకి...." అంటూ ఆగాడు రాజారావు.

"మూడొందలు ఇవ్వండి" అన్నారు అప్పారావుగారు.

మూడు వంద కాయితాలు బల్లమీద పెట్టాడు రాజారావు. వారది తీసుకుని సాభిప్రాయంగా తలూపారు. మేము మరోసారి కృతజ్ఞతలు చెప్పి సెలవు తీసుకుంటామని లేచాము.

ఇంతలో ఒక పదేళ్ళ కుర్రాడు పరిగెత్తుకుంటూ వచ్చాడు- "మామయ్యా!" అంటూ.

"ఏరా! చంటీ! ఇలా వచ్చావ్" అడిగారు అప్పారావుగారు.

"మీరు ఫోన్‌చేసి ముఖ్యమంత్రిగారు పనుంది హైదరాబాద్ అని ఏదో అన్నారట. నాన్నగారికి అర్థంగాక మిమ్మల్ని ఏమిటో కనుక్కు రమ్మన్నారు" అన్నాడు చంటి.

వెళ్ళడానికి నాలుగడుగులు ముందుకేసిన మా కాళ్ళు ఠక్కున ఆగిపోయాయి. రాజారావు, నేను ఒకరి మొఖాలు ఒకరు చూసుకుని వెనక్కితిరిగి చూసేసరికి శ్రీ అప్పారావుగారు కుర్చీలో లేరు. ●

